ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.01.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో ఈ తెల్లవారు ఝామున జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించారు.
2. 34 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయ ప్రణాళికతో జాతీయ కీలక ఖనిజాల మిషన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.
3. తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగుస్తుండడంతో ఈ స్థానాలకు వచ్చే నెల 27వ తేదీ ఎన్నికలు జరగనున్నాయి.
4. ఈ నెల 26న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో 'మహాకుంభ్ 2025 స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తం ఆధారంగా ఉత్తరప్రదేశ్ శకటం ఉత్తమ అవార్డును గెలుచుకుంది.

---------

**MAHAKUMBH-AKHARA**

ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళాలో ఈ తెల్లవారు ఝామున జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించడంతో అమృత్ స్నాన ఘట్టానికి అంతరాయం ఏర్పడింది. మహాకుంభ్ డిఐజీ వైభవ్ కృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ – ఇప్పటివరకు 25 మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ ఘటనలో 60 మంది గాయపడ్డారని చెప్పారు.

.... సౌండ్ బైట్.... డిఐజీ .....

పరిస్థితి సద్దుమణగడంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తిరిగి భక్తులను స్నాన ఘట్టాల వద్దకు అనుమతించింది. ఈరోజు మౌని అమావాస్య సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని త్రివేణి సంగమం వద్ద వివిధ అఖాడాలకు చెందిన సాధువులు, సన్యాసులు అమృత స్నానం ఆచరించారు. సాధువులు, సన్యాసులపై పూలవర్షం కురిపించారు. లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానాలు చేస్తున్నారు. మౌని అమావాస్య మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉండడంతో, ఈ రోజు అమృత స్నాన్ అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటల వరకు ఐదు కోట్ల మందికి పైగా ప్రజలు పవిత్ర స్నానం ఆచరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఘట్టంగా గుర్తింపు పొందిన మహా కుంభమేళా ఈ నెల 13న ప్రారంభమైంది. ఇప్పటివరకు దాదాపు 25 కోట్ల మంది భక్తులు స్నానాలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రైల్వే శాఖ ఈరోజు 190 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

**NSD**

**REV DAY MAHAKUMBH - AMRIT SNAN**

మౌని అమావాస్య సందర్భంగా, ప్రయోగ్ రాజ్ లో తమ సమీపంలోని గంగా ఘాట్‌లో పవిత్ర స్నానాలు ఆచరించాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భక్తులకు సూచించారు. సంగం నోస్ ఘాట్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈరోజు ప్రయాగ్‌రాజ్ కు 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు వచ్చారని అన్నారు. భక్తులంతా సంగం నోస్ ఘాట్ కు వెళ్లాలనుకోవడం వల్ల ఈ తీవ్ర ఒత్తిడి నెలకొందన్నారు. 15-20 కిలోమీటర్ల పరిధిలో తాత్కాలిక ఘాట్‌లను ఏర్పాటు చేశామని, ప్రజలు తమ సమీప ఘాట్‌లో పవిత్ర స్నానాలు ఆచరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పుకార్లను పట్టించుకోవద్దని, సహనం పాటించాలని యోగి ఆదిత్యనాథ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆదిత్యనాథ్ మాట్లాడుతూ...

NSD

## PM-PRAYAGRAJ

కాగా, ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో జరిగిన ప్రమాదం బాధాకరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన భక్తులకు నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక పాలనా యంత్రాంగం బాధితులను అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. తాను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో మాట్లాడానని, రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదిస్తూ ఉంటున్నానని ప్రధానమంత్రి చెప్పారు.

NSD

## CONDOLENCES

ప్రయాగరాజ్ లోని మహా కుంభమేళాలో తొక్కిసలాట దుర్ఘటన జరగడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతి చెందినవారి కుటుంబాలకు ఆయన సంతాపం తెలియచేశారు. బాధితుల కుటుంబాలకు పూర్తి మద్దతును, క్షతగాత్రులకు తగిన వైద్య సహాయాన్ని అందించాలని రేవంత్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కూడా ఈ దుర్ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

NSD

## CABINET DECISIONS

34 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయ ప్రణాళికతో జాతీయ కీలక ఖనిజాల మిషన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. హరిత, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ – ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి - కీలక ఖనిజాల ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు. ఇంధన మార్పు, వ్యవసాయం, రక్షణ,

ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్లు, రవాణా, ఏరో స్పేస్, అణుశక్తి తదితర రంగాలకు - కీలక ఖనిజాల సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ముఖ్యమని అశ్వనీ వైష్ణవ్ అన్నారు.

**NSD**

**MLC ELECTIONS**

తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగుస్తుండడంతో ఈ స్థానాలకు వచ్చే నెల 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, పట్టభద్రుల నియోజకవర్గం, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగుస్తుంది. దాంతో ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి రోజు ఫిబ్రవరి 10వ తేదీ కాగా, ఎన్నికల నియమావళి తక్షణమే ఆయా నియోజకవర్గాల్లో అమల్లోకి వచ్చింది.

**MSL**

## PM-DELHI RALLY EARLY

పేదలకు ఇళ్లు కట్టించి, ఢిల్లీని ఆధునికంగా తీర్చిదిద్ది, ప్రతి ఇంటికి కుళాయి నీటిని అందించి, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించే ప్రభుత్వాన్ని ఇప్పుడు ఢిల్లీ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.  ఈ మధ్యాహ్నం ఈశాన్య ఢిల్లీలోని యమునా ఖాదర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ - సాకులు చూపిస్తూ, దోపిడీలను, అబద్ధాలను కొనసాగించలేరని మోదీ ఆమ్ ఆద్మీ పార్టీపై మోదీ మండిపడ్డారు.25 ఏళ్ల కాంగ్రెస్, ఆప్ పార్టీ పాలనలో ఢిల్లీ సమస్య అలాగే ఉందని, రెండు తరాలను రెండు పార్టీలు నాశనం చేశాయన్నారు. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకివచ్చినతర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిం టినీ నిర్ణీత గడువులోగా నెరవేరుస్తామని, ఇదే మోదీ హామీ అని ప్రధానమంత్రి చెప్పారు.

## BEST TABLEAU AWARDS

ఈ నెల 26న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో 'మహాకుంభ్ 2025 స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తం ఆధారంగా ఉత్తరప్రదేశ్ శకటం ఉత్తమ అవార్డును గెలుచుకుంది. త్రిపుర శకటం 2వ అవార్డును గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ 'ఏటికొప్పాక బొమ్మలు, ఎకో-ఫ్రెండ్లీ చెక్క బొమ్మల'తో ఉన్న శకటానికి 3వ అవార్డు లభించింది. కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలలో, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'జన్ జాతీయ గౌరవ్ వర్ష్' ఉత్తమ అవార్డును గెలుచుకుంది. కాగా ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్ అవార్డును జమ్మూ, కాశ్మీర్ రైఫిల్స్ కాంటింజెంట్ ఆఫ్ సర్వీసెస్ గెలుచుకుంది. ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కాంటింజెంట్ CAPF, ఇతర సహాయక దళాల అవార్డును గెలుచుకుంది. MyGov పోర్టల్‌లో ప్రజలు ఓటు వేసిన గుజరాత్ తన 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' శకటం - పాపులర్ ఛాయిస్ కేటగిరీలో ఉత్తమ అవార్డును గెలుచుకుంది.

**NSD**

**ఇస్రో**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుండి NVS - 02 ఉపగ్రహాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో ఈరోజు విజయవంతంగా ప్రయోగించింది. భూ కక్ష్య ఉపగ్రహ వాహక నౌక GSLV-F15 ఈ ఉదయం 6 గంటల 23 నిమిషాలకు NVS-02 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి చేపట్టిన ఈ నూరవ ప్రయోగంతో ఇస్రో ఒక మైలురాయిని అధిగమించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన రెండవ తరం నావిక్ ఉపగ్రహాలు అత్యాధునిక పరిజ్ఞానంతో నిరంతర సేవలు అందించనున్నాయని చెప్పారు.

NSD

**BEATING RETREAT ( Early)**

The Beating Retreat ceremony is underway at the historic Vijay Chowk in New Delhi . President Droupadi Murmu, Vice-President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Defence Minister Rajnath Singh, Lok Sabha Speaker Om Birla and other Union Ministers are present on the occasion. The ceremony commence with the iconic 'Kadam Kadam Badhaye Ja' tune, followed by enthralling tunes such as Amar Bharati, Indradhanush, Jai Janam Bhumi, and Veer Siachen by the Pipes and Drums band.

**BEST TABLEAU AWARDS**

Uttar Pradesh's tableau, based on the theme 'Mahakumbh 2025 - Swarnim Bharat: Virasat aur Vikas', has won the best tableau award at the Republic Day Parade held on 26th January at Kartavya Path in New Delhi. Meanwhile, Tripura's 'Eternal Reverence: The Worship of 14 Deities in Tripura - Kharchi Puja' themed tableau was adjudged 2nd, and Andhra Pradesh's tableau depicting 'Etikoppaka Bommalu - Eco-Friendly Wooden Toys' won the 3rd prize. Amongst the Central Ministries and Departments, the Ministry of Tribal Affairs' 'Janjatiya Gaurav Varsh' won the best tableau award. Meanwhile, the best Marching Contingent award was won by the Jammu and Kashmir Rifles Contingent among Services, while the Delhi Police Marching Contingent won the award among CAPFs and other auxiliary forces. The Central Public Works Department and 'Jayati Jai Mamah Bharatam' Dance Group were conferred with the Special Prize: (75 years of the Constitution of India). In addition, Gujarat won the best tableau award for its 'Swarnim Bharat: Virasat aur Vikas' tableau in the Popular Choice Category, after an online poll was conducted on the MyGov portal for citizens to vote for their favourite tableau and Marching Contingents. Uttar Pradesh was the runner-up, while Uttarakhand's 'Cultural Heritage and Adventure Sports' tableau won the 3rd spot. The Signals Contingent won the Best Marching Contingent among Services, and the CRPF Marching Contingent won among CAPFs and other auxiliary forces.

**MAHAKUMBH-AKHARA**

The saints and seers of different Akhaaras today took amrit snan at Triveni Sangam on the occasion of Mauni Amavasya. Flower petals were showered on saints and seers. Earlier the bathing ritual of akharas were deferred due to overcrowding and incident occurred at Sangam ghat. The second Amrit Sanan of Mahakumbh is underway and lakhs of devotees are taking the holy dip at Triveni Sangam. Mauni Amavasya holds significant religious importance, and the Amrit Snan on this day is considered highly auspicious. Over five crore people had taken the holy dip till 2 PM today. The Maha Kumbh Mela, recognized as the world's largest religious gathering, commenced on 13th January and nearly 25 crore devotees had taken bath so far.

The railway administration has planned to run 190 special trains today so that people do not face any inconvenience. Talking to media, Chief Public Relations Officer, North Central Railway, Shashikant Tripathi said, after taking a bath, a large number of devotees are coming towards the railway station to return their home.

**CM-ISRO:** Telangana Chief Minister A Revanth Reddy extended his heartfelt congratulations to the Indian Space Research Organisation (ISRO) on the successful 100th launch of the GSLV-F15 rocket. Taking to Social media Twitter (X), the Chief Minister described the achievement as a proud moment for the country . X 4

**ISRO LAUNCH:** The Indian Space Research Organisation (ISRO) successfully launched its new generation satellite NVS - 02 from Sriharikota in Andhra Pradesh today. Geosynchronous Satellite Launch Vehicle (GSLV-F15) carrying the NVS-02 lifted off at 6:23 AM this morning. This launch marks a remarkable milestone for ISRO commemorating the 100th launch from Satish Dhawan Space Centre in Sriharikota. SRO's premier rocket GSLV F15 placed the NVS 02 satellite in the precise geosynchronous transfer orbit. Speaking after the successful launch of the mission Dr V Narayanan, Chairman ISRO said. The second-generation NavIC satellites are envisaged to augment NavIC base layer constellation with enhanced features for ensuring continuity of services. NSD 10

**CABINET DECISIONS:**The Union government has approved the National Critical Mineral Mission with an outlay of more than 34 thousand crore rupees. The decision has been taken to build a resilient value chain for critical mineral resources essential for promoting green technologies. Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw highlighted the importance of critical minerals for the development of the economy. He said, critical mineral technologies are vital for energy transition, agriculture, defence, electronics, telecommunications, transport, aerospace, nuclear and other sectors. The government has also approved the price for ethanol procurement from sugarcane feedstock. NSD 10

**MLC ELECTIONS:** In Telangana, elections to three MLC seats will be held on 27th of next month due to retirement of the sitting members. The Election Commission of India has released the schedule to this effect. Medak-Nizamabad-Adilabad graduates' constituency and Medak-Nizamabad-Adilabad and Warangal-Khammam-Nalgonda teacher's constituencies will fall vacant from 29th March. As per the schedule, the election will be held on 27th of next month from 8AM to 4PM and the counting will be conducted on 3rd March. The last date for filing nominations is 10th of next month. The Model Code of Conduct (MCC) has come into force with immediate effect in the election-bound regions. MSL 9